శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, డిసెంబరు 13, ప్రభాతవార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి 7171 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 74.440 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్సికి 200, ఎస్ఎఫ్సికి 100, పెన్నా డెల్టా 0, కండలేరు వరద కాలువకు 2000 క్యూసెక్కులు, పెన్నా నదికి 2650 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 100.096 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

మెకాళ్ళపై చంద్రబాబుకు వేడుకలు!

కలువాయి సేవ్ అంటు నినాదాలు!!

- 5 వ రోజుకు చేరిన కలువాయి సేవ్ ఉద్యమం
- పార్టీలకు అతీతంగా నడుస్తున్న పోరాటం

కలువాయి డిసెంబర్ 13 ప్రభాతవార్త "కలువాయిసేవ్" అంటు మేము ఆత్మకూరు డివిజన్లో,నెల్లూరు జిల్లానే ఉంటామంటు పెద్దఎత్తున ర్యాలీలు నిరసనలు ఉద్యమ పాఠలతో, నినాదాలతో మహిళలు సైతం రోడ్డెక్కి ఆందోళనతో కద్దం తొక్కారు. తిరుపతి వద్దు-నెల్లూరు ముద్దు అనేనినాదంతో కలువాయి బస్టాండ్ సెంటర్ నందు 5 వరోజు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు చల్లా రఘురామిరెడ్డితోపాటు, పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిదులు శనివారం తిరుపతి జిల్లామాకు వద్దంటు నినాదాలు చేస్తు నిరసనలు తెలియజేశారు.నిరసన కారులకు సంఘీ భావం తెలియజేస్తు ఆటో కార్మికులు గ్రామంలో పెద్దఎత్తున ర్యాలీలు నిర్వహించగా గిరిజనులు వీరితోపాటు ఆర్యవైశ్యులు,వ్యాపారవర్గాలు, యువకులు జెఏసి సభ్యులు పాల్గోని నిరసన కారులకు సంఘీభావం తెలిపారు. మండలంలో అన్ని గ్రామాల నుండి జెఏసి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలువాయి మండలానికి ఉండే విధంగాప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సానుకూలంగా సంతకాల సేకరణను నిర్వహించారు.

వినూత్న తరహాలో నిరసన : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు

మామొర ఆలకించండి కలువాయి మండలాన్ని అన్ని విధాల అందరికి అందుబాటులో ఉండే నెల్లూరు జిల్లాలోని ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని దాచూరు సర్పంచ్ రాజుల అనూరాధ శ్రీనివాసులురెడ్డి, ఉపసర్పంచ్ ఉండేలా శ్రీనివాసులురెడ్డితోపాటు గ్రామ టిడిపినాయకులు ప్రజలు మోకాళ్ళపై కూర్చోని చంద్రబాబునాయుడు పట్టం వద్ద చేతులు చాపి వేడుకున్నారు.

రసాబసగా జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

- విజయదీపిక స్టడిమెటీరియల్ ఆవిష్కరణ
- కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని ఏకగ్రీవ తీర్మానం
- కావలి, సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు డివి కృష్ణారెడ్డి, నెలవల విజయశ్రీ, జడ్పీటీసీలు, ఎంపిపిలు, అధికారులు హాజరు

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 13, ప్రభాతవార్త 2026 - 2027 వార్షిక బడ్జెట్ అంచనాలకు, 2025-2026 సవరించిన బడ్జెట్ అంచనాలకు సభ్యులు ఏకగ్రీవంగా సమ్మతి తెలపడంతో ఆమోదించినట్లు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అధ్యక్షతన జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, సిఇవో శ్రీధర్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కావలి, సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు డివి కృష్ణారెడ్డి, నెలవల విజయశ్రీ, జడ్పీటీసీలు, ఎంపిపిలు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ ఆదాయ వ్యయములను పద్దుల వారీగా కలుపుకుని 2026-27 సంవత్సరపు బడ్జెట్ అంచనాలలో రూ.61,07,26,000.00లు ఆదాయంగా తీసుకుని, వ్యయముగా రూ.61,06,73,896.00లు చూపించి బడ్జెట్ అంచనాలు రూపొందించారు. రూ.52,104.00లు మిగులు బడ్జెట్ అంచనాలను తయారు చేశారు. వీటికి సభ్యులు ఆమోదం తెలిపారు. అలాగే 2025-26 సంవత్సరంలో సవరించిన అంచనాలలో రూ.76,45,62,703.00లు ఆదాయంగా రూ.71,98,30,376.00లు వ్యయంగా మూపిం చారు. వీటికి సభ్యులు ఆమోదం తెలిపినట్లుగా జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు. తొలుత సమావేశంలో వ్యవసాయం, జలవనరులు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, ఆర్అండ్బి శాఖలవారీగా సభలో చర్చించారు. ప్రధానంగా యూరియా సరఫరాను మెరుగువరచాలని సభ్యులు కోరగా, రైతుల అవసరాల మేరకు ఈ ఏడాది యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎటువంటి ఇబ్బందులు లేవని, అడిగిన వెంటనే యూరియాను సరఫరా చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి సత్యవేణి సభ్యులకు వివరించారు. అలాగే నందవరం, నందిపాడు, మద్రిపాడు, గౌరవరం, కలువాయి మండలంలో రహదారులు, పలు ప్రధాన రహదారుల మరమ్మత్తులు, నూతన రోడ్లు మంజూరుపై సభ్యులు ప్రశ్నించారు. నూతనంగా మంజూరైన ఆరోగ్యకేంద్రాల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చిన అన్ని సమస్యలను ఆయాశాఖల అధికారులు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా యూరియా సరఫరా, రహదారుల సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. సమావేశం ప్రారంభానికి ముందు ఇటీవల మరణించిన దక్కిలి జడ్పీటీసీ కలివెల రాజేశ్వరమ్మ మృతికి సంతాపంగా సభ్యులందరూ మోనం పాటించారు. కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని ఏకగ్రీవ తీర్మానం జిల్లా పరిషత్ సమావేశంలో కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగించేలా సభ్యులు ప్రధానంగా చర్చించారు. తిరుపతి జిల్లాలో కలపడం వల్ల ఎదురయ్యే సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. నెల్లూరు జిల్లాలోనే కొనసాగించే సభ్యుల ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ మేరకు సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేయగా, ప్రభుత్వానికి నివేదిక పంపుతామని జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ తెలిపారు.

విజయదీపిక స్టడి మెటీరియల్ ఆవిష్కరణ

విజయదీపిక స్టడీ మెటిరియల్ను జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు. జిల్లాలోని 418 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 20500 మంది విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ను ఉచితంగా అందించనున్నారు. పదో తరగతిలోని అన్ని పాఠ్యాంశాల సమగ్ర సమాచారంతో ఒకే బుక్లెట్గా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా ఈ విజయదీపికను రూపొందించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఇవో మోహన్ రావు, జిల్లా వ్యవసాయాధికారి సత్యవేణి, జలవనరులశాఖ ఎస్ఈ దేశ్నాయక్, సోమశిల ఎస్ఈ వెంకటరమణారెడ్డి, టిజిపి ఎస్ఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆర్అండ్బి ఎస్ఈ ప్రసాదరావు, డిఎంఅండ్హెచ్వో సుజాత, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మలుపులు తిరుగుతున్న నెల్లూరు రాజకీయం

నెల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం తాజాగా 43వ వార్డు వైఎస్సార్సీపీ కార్పొరేటర్ కరిముల్లా టీడీపీలోకి చేరారు. మంత్రి నారాయణ టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు అజీజ్. ఈనెల 18న మేయర్ పై అవిశ్వాసం నేపథ్యంలో రసకందాయంగా మారిన సింహపురి రాజకీయం. ఈ సందర్భంగా కరిముల్లా మాట్లాడుతూ మమ్మల్ని ఎన్నుకున్న ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే అధికార పార్టీ సహకారం కావాలి. ప్రభుత్వం మారిన తరువాత అభివృద్ధి కొనసాగించలేకపోయాను. నారాయణ నేతృత్వంలో పని చేయాలనే టీడీపీలో చేరా. మంత్రి నారాయణ నెల్లూరులో చేస్తున్న అభివృద్ధి చూసి టీడీపీలో చేరాను.

టీచర్స్ క్రికెట్,త్రోబాల్ టోర్నమెంట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కావలి,డిసెంబరు13ప్రభాతవార్త కావలి తుమ్మలపెంట రోడ్డులోని జడ్పీ హైస్కూల్ గ్రౌండ్లో శనివారం నిర్వహించిన కావలి డివిజన్ ఏపి టిచర్స్ క్రికెట్, త్రోబాల్ టోర్నమెంట్ను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఉపాధ్యాయులు, అధికారులు, క్రీడాకారులు,వార్డు నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం టోర్నమెంట్లో పాల్గొన్న క్రీడాకారులతో కలసి ఎమ్మెల్యే క్రికెట్ ఆడి ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,ఉపాధ్యాయులు క్రీడల్లో పాల్గొనడం విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యాశాఖాధికారులు, క్రీడాకారులు, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికోండ కిశోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబు రావు, టీడిపి నాయకులు దావులూరు దేవకుమార్, వల్లేరు కిరణ్ కుమార్ తదితరులు వున్నారు.

కలువాయిని తిరుపతిలో కలపడం పై

అభ్యంతరం వ్యక్తం చేసిన జడ్పిటిసి అనీల్కుమార్రెడ్డి

జడ్పి సమావేశంలో గళం విప్పిన వైనం

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 13, ప్రభాతవార్త జిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని కలువాయి జడ్పిటిసి సభ్యులు బులగాకుల అనీల్కుమార్రెడ్డి గళం విప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. తిరుపతికి వెళ్ళాలంటే 160 కిలోమీటర్లు పైన పోవాల్సి వుస్తుందని,అదే నెల్లూరులో అయితే కేవలం 60 కిలోమీటర్లు ప్రయాణం చేయాలని ఆయన తెలిపారు.గూడూరు రెవిన్యూ డివిజన్లో కలిపితే గూడూరుకి 70 కిలోమీటర్లు పోవాల్సి వస్తుందని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అదే ఆత్మకూరు రెవిన్యూ డివిజన్లో ఉంటే కేవలం 35 కిలోమీటర్ల దూరంలో వెళ్ళి రావచ్చునని ఆయన స్పష్టం చేశారు. కలువాయిని తిరుపతిలో కలిపితే సోమశిల,కండలేరు రెండు తిరుపతిలో కలిసి పోతాయని దాని ద్వారా భవిష్యత్తులో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వెంకటగిరి శాసనసభ్యులుగా ప్రస్తుత దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రెడ్డి కూడా కలువాయిని తిరుపతిలో కలపరాదంటు అభ్యంతరం వ్యక్తం చేసి నిలిపారని అనీల్కుమార్రెడ్డి గుర్తు చేశారు. ప్రభుత్వం పునఃపరిశీలించి కలువాయిని నెల్లూరులోనే ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనీల్కుమార్రెడ్డి ప్రతిపాదనకు సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. జడ్పిచైర్మన్ ఆనం అరుణమ్మకి, జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లుకి,జిల్లా అధికారులకు కలువాయిని కలిపితే వచ్చే ఇబ్బందుల గురించి ఆయన క్షుణ్ణంగా తెలియజేశారు.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో మార్గశిర మాస శనివారం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, దంపతులు, మాజీ చైర్మన్ పోలుదాసు వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

పేద దళితుల భూములపై అగ్రకులాల పెత్తనం

- దళితులను బెదిరించి అక్రమంగా డబ్బులు వసూళ్లు
- జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్కు దళిత రైతులు ఫిర్యాదు

సైదాపురం, డిసెంబర్ 13, ప్రభాతవార్త నిరుపేదలైన దళితులు సాగు చేసుకుంటున్న భూములపై అగ్ర కులాల వారు పెత్తనం చేస్తూ ఆ దళితులకు సంబంధించిన జామాయిల్ పంట కోత కోసే సమయానికి వారిని బెదిరించి భారీగా డబ్బులు వసూళ్లు చేసిన సంఘటన సైదాపురం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని పాలూరు గ్రామం అరుంధతీయ వాడకు చెందిన దళిత రైతులు శనివారం మీడియా ముందుకు వచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులమైన మాకు పాలూరు గ్రామ రెవెన్యూ పరిధిలో రికార్డు పరంగా ఉన్న ప్రభుత్వ భూములను సాగు చేసుకుని జీవనం సాగించేందుకు 1973 సంవత్సరంలో సుమారు 41మంది దళిత రైతులకు ప్రభుత్వం భూమి ఇచ్చిందని తెలిపారు. అయితే పాలూరు గ్రామం అగ్రకులానికి చెందిన వేమసాని సుబ్బరామయ్య, వేమసాని సుబ్బయ్య, వేమసాని శ్రీనివాసులు అనే వారు మా దగ్గరకు 13సంవత్సరాల కింద వచ్చి మాకు పది సంవత్సరాలు జామాయిల్ సాగు చేసుకునేందుకు లీజు ఇవ్వమని కోరగా మేము వారికి పది సంవత్సరాలు లీజు ఇవ్వడం జరిగిందని, ఈ లీజు ఒప్పందంలో ఎకరానికి సంవత్సరానికి గాను వెయ్యి రూపాయలు చొప్పున వారు ఇచ్చి.. జామాయిల్ రెండవ కటింగ్ మీకు ఇచ్చేస్తామని అలాగే నిరుపేదలైన మీకు పట్టాలు కూడా చేయిస్తామని చెప్పడంతో నోటిమాటతో లీజు ఒప్పందం చేసుకోవడం జరిగిందని దళిత రైతులు తెలిపారు. అయితే జామాయిల్ మొదటి కోత కోసి వాళ్ళు అమ్ముకున్నారని, రెండవ కోత వచ్చే లోపు లీజుకు తీసుకున్న వాళ్ళు మమ్మల్ని బెదిరించి కోత కోయడంతో మేము అడ్డుకోవడం జరిగిందని, దీంతో వాళ్ళు మాపై దురుసుగా ప్రవర్తిస్తూ ఈ భూమి మాదే అంటూ బెదిరింపులకు పాల్పడి భయభ్రాంతులకు గురి చేశారని దళిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో తూర్పుపూండ్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, సొసైటీ అధ్యక్షుడు అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు లీజుదారులతో కుమ్మక్కై మధ్యలో జోక్యం చేసుకుని మాకు ప్రభుత్వం ఇచ్చిన 37ఎకరాలలో 25 ఎకరాల భూమిని అగ్రకులాల వారికి ఇవ్వాలంటూ లేకపోతే మీకు ఒక సెంటు భూమి కూడా లేకుండా చేస్తానని బెదిరించడం జరిగిందని వారు తెలిపారు. అయితే మమ్మల్ని భూముల దగ్గరకు కూడా రానివ్వకుండా జామాయిల్ కోత కోసి అమ్ముకోకుండా భయభ్రాంతులకు గురి చేయడంతో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళగా.. ఆయన వెంటనే స్పందించి జామాయిల్ కోతకు అనుమతులు ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. అయినప్పటికి సుబ్రహ్మణ్యం నాయుడు లీజు తీసుకున్న వారు అధికారుల మాట కూడా లెక్కచేయకుండా భూమి అయిన ఇవ్వండి, డబ్బులు అయిన ఇవ్వండంటూ బెదిరిస్తూ జామాయిల్ కొనేందుకు వచ్చిన వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఏమి చేయలేని పరిస్థితుల్లో ఎక్కడ మా భూములు మాకు దగ్గకుండా చేస్తారనే భయంతో 41 మంది పేద దళితులమైన మా దగ్గర ఒక్కొక్కరికి రూ.30వేలు చొప్పున 12లక్షల 30 వేల రూపాయలను అమ్మినేని సుబ్రహ్మణ్యంనా యుడు లీజు తీసుకున్న వేమసాని సుబ్బరామయ్య, సుబ్బయ్య, శ్రీనివాసులు తదితరులు మా దగ్గర బలవంతంగా డబ్బులు వసూళ్లు చేశారని, అవి కాకుండా జామాయిల్ కొన్న వ్యాపారస్తుల దగ్గర కూడా రూ.5లక్షలు వసూళ్లు చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి కూడా ఈ విషయాలు బయటకు చెప్తే మిమ్మల్ని ఇబ్బంది పెడతామని బెదిరిస్తున్నారని దళిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్కు ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని దళిత రైతులకు న్యాయం చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

పూర్తి స్థాయిలో విచారణ చేపడతాం : తహసీల్దార్ ఎం.సుభత్ర

ఈ విషయమై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని ఆమె తెలిపారు.

వైఎస్సార్సీపీకి రిటర్న్ గిప్ట్

- టీడీపీలోకి క్యూ కడుతున్న వైఎస్సార్సీపీ కార్పొరేటర్లు
- మంత్రి నారాయణ వ్యూహాలకు ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఫ్యాన్ పార్టీ
- టీడీపీని గెలికి తప్పుచేశామని తలలు పట్టుకుంటున్న వైసీపీ నేతలు
- మంత్రి నారాయణ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకోనున్న మరో ఇద్దరు వైసీపీ కార్పొరేటర్లు
- ఫలించిన మంత్రి నారాయణ వ్యూహం
- అవిశ్వాస తీర్మానం వేళ మరో కోణం చూపించిన క్లాస్ మినిస్టర్ నారాయణ

నెల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త - వైద్యం నెల్లూరులో మంత్రి నారాయణ వ్యూహాలకు ఫ్యాన్ పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మేయర్ పై అవిశ్వాసం నేపథ్యంలో సింహపురి రాజకీయం కొత్త మలుపులు తిరుగుతుంది. మంత్రి నారాయణ ఎప్పుడు డెవలప్మెంట్ అంటూ తిరుగుతారని, రాజకీయం తెలీదు అనుకున్న వైసీపీ పప్పులోకాలు వేసింది. అవిశ్వాస తీర్మానం వేళ అభివృద్ధి మంత్రిగా పేరుగాంచిన నారాయణ మరో కోణం చూపించారు. వ్యూహాత్మక ఎత్తుగడలతో ఫ్యాన్ పార్టీ నేతల ఎత్తులను చిత్తు చేశారు. వైసీపీ అధినేత జగన్ సమక్షంలో కండువాలు కప్పించుకున్న కార్పొరేటర్లు మరలా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇవాళ తాజాగా వైసీపీ నగర అధ్యక్షుడే పార్టీ మారిపోవడంతో ఆ పార్టీ నాయకులు అయోమయంలో పడిపోయారు. మంత్రి నారాయణ సమక్షంలో ఇద్దరు వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముందుగా 42 వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా, అనంతరం 37వ డివిజన్ కార్పొరేటర్లో బొబ్బల శ్రీనివాస్ యాదవ్ పార్టీలో చేరారు. అనంతరం కార్పొరేటర్లు మాట్లాడుతూ మంత్రి నారాయణ రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్రెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి టీడీపీలో చేరానని, తాను వైసీపీలో ఉన్నప్పటికి మంత్రి నారాయణ అనేక రకాలుగా సహాయం చేశారన్నారు. ఎప్పుడు పార్ట మారాలని నన్ను అడగలేదని, నేను స్వచ్ఛందంగానే వైసీపీ నుంచి టీడీపీలో చేరారన్నారు. మిగిలిన 11 నెలల పదవీ కాలంలో నగర అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతో టీడీపీలో చేరారని తెలిపారు. నేను పార్టీ మారడం వెనుక ఎవరి ప్రోద్బలం లేదన్నారు. మేయర్పై అవిశ్వాస తీర్మానం గెలిచి తీరుతామన్నారు. అనంతరం టీడీపీ అధికార ప్రతినిధి మాట్లాడుతూ నెల్లూరు మేయర్ స్రవంతి ఎప్పుడు మేయర్ గా వ్యవహరించడం లేదన్నారు. రాజకీయాలు వేరు.. అభివీద్ధి వేరు అని మంత్రి నారాయణ చెప్పారన్నారు. కార్పొరేటర్లు స్వచ్ఛందంగా పార్టీ మారి నగర అభివృద్ధి చేసుకోవాలని నిర్ణయించారని, వైసీపీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ నాయకులు భాష వల్లే 11 సీట్లకు ప్రజలు పరిమిత్తం చేస్తారని, కేవలం అభివృద్ధి కోసమే కార్పొరేటర్లు పార్టీ మారుతున్నారన్నారు. రోజుకో రిటర్న్ గిప్ట్ అందుకొంటున్న వైసీపీ నేతలు టీడీపీని అనవసరంగా గెలికి తప్పు చేశామని తలలుపట్టుకుంటున్నారు.

పరిశుభ్రత అంటే ఇదేనా...

కొడవలూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త : మండలంలోని నార్త్‌రాజుపాలెం సెంటర్‌లో చెత్తాచెదారం కుప్పలు తిప్పలుగా ప్రజలకు దర్శన మిస్తున్నాయి. ఒకపక్క పారిశుద్ధ్యం, అభివృద్ధి, పరిశుభ్రత అంటూ సభల్లో మస్తుగా ప్రసంగి స్తుంటారు. రాజుపాలెం కూడలి సమీపాన, మ ాఈ ఆవరణ రోడ్డుపైన ఎక్కడ చెత్త అక్కడే దర్శనమిస్తున్నాయి. చెత్తాచెదారం నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతుంది. పరిశుభ్రత చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

స్వర్గీయ ఆదినారాయణరెడ్డి సేవలు చిరస్మరణీయం: పలువురు నేతలు

కందుకూరు డిసెంబరు 13 ప్రభాతవార్త : కందుకూరు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మానుగుంట ఆది నారాయ ణరెడ్డి సేవలు చిరస్మరణీయమని పలువురు సీనియర్ నాయకులు అన్నారు. ఆయన 37వ వర్ధంతి కార్యక్ర మాన్ని మాచవరంలో ఘనంగా నిర్వహించారు.మాజీ మంత్రి మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో పలువురు నేతలు పాల్గొని ఆయనకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆయనతోగల అనుభవాలు పంచుకున్నారు.ఆయన సేవలు కందుకూరు నియోజకవర్గ ప్రజల్లో చిరస్మర ణీయమన్నారు. ఆయన జీవితం నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు.ఆయన సమకాలికుడు సీనియర్ నేత ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కాకు వెంకటస్వామి మాట్లాడుతూ ఆది నారాయణరెడ్డి నంబర్ వన్ నాయకుడన్నారు.నైతిక విలువలతోకూడిన రాజకీయవేత్త అన్నారు. రైతుల సమస్యల పరిష్కారంలో మంచి దిట్ట అన్నారు.నిరాడంబరుడన్నారు.రాజకీయాలకతీతంగా అందరిని అప్యా యతగా పలకరించేవారని పలు సంఘటనలు గుర్తుచేశారు.ఆయన మంచితనం వలన 4సార్లు అసెంబ్లీకి పోటీచేసి 3సార్లు గెలిచారన్నారు.ఒకానొక సమయంలో రాజకీయవైరుద్యం గల నలమోతు చెంచు రామా నాయుడు, దివి కొండయ్య చౌదరిలు సైతం ఏకమై ఆదిరెడ్డిని ఓడించడానికి ప్రయత్నం చేసినట్లు తెలి పారు.ఈ కలయికను కొండయ్యచౌదరి ముఖ్యఅనుచరుడైన ఆనాటి చుట్టుగుంట నేత కంద్ర నరసయ్య వ్యతిరేకించి ఆదిరెడ్డి వెంట నడిచినట్లు గుర్తుచేశారు.1972లోనూ,1983లోనూ మంత్రులుగా పనిచేసిన నలమోతు చెంచురామానాయుడు, దివి కొండయ్యచౌదరిలపై పోటీచేసి గెలిచినట్లు తెలిపారు. మరోనేత కె.వసంతరావు మాట్లాడుతూ 1975లో ఆయనతో గల అనుభవాలను వివరించారు.ఆయన హయాంలో డీలరుగా పనిచేసేవాడినన్నారు.ఆ సందర్భంగా ఎదురైన పలు సంఘటనలు గుర్తుచే ారు. సుమారు మూడన్న రదశాబ్దాలపాటు మానుగుంట కుటుంబం నైతికవిలువులతోకూడిన రాజకీ యాలు చేస్తున్నట్లు తెలిపారు. కాలం ఎంత గడిచిన మహనీయుల సేవలు మరువలేనివే అన్నారు.బౌతికంగా ఆయన మనమధ్య లేకపోయినా ఆయన సేవలు శాశ్వతంగా కందుకూరు నియోజకవర్గ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు.ఇందుకు నిదర్శనమే ఈ నాటి జనసమూ హమన్నారు .తరాలు మారిన వారి కుటుంబంతో నియోజకవర్గ ప్రజలలో అనుభంధం కొనసాగుతూనే ఉంటుం దన్నారు.వలేటివారిపాలెం జెడ్పీటీసీ అడ్వైజర్ హరిబాబు,కోవూరు సర్పంచ్ ఆవుల మాధవ రావు,కొండసముద్రం మన్నం రమేష్ తదితరులు మాట్లాడుతూ మానుగుంట కుటుంబానికి కందుకూరు నియోజకవర్గ ప్రజలకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు.తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న మాజీ మంత్రి మహీధర్‌రెడ్డి తాజా రాజకీయాల్లో ఎన్ని ప్రలోభాలు,అవాంతరాలు ఎదురయినా నైతిక విలువలతో కూడిన రాజకీయం చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు నేతలు పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేయండి

నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్మాత్మకంగా ఈనెల 11వ తేదీ నుంచి నిర్వహిస్తున్న అటల్ మోదీ సుపరిపాలన బస్సు యాత్ర 15వ తేదీ నెల్లూరు జిల్లాలోకి ప్రవేశిస్తుందని, ఈ యాత్రను భారతీయ జనతా పార్టీ, కూటమి నేతలు, కార్యక ర్తలు విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 15వ తేదీ ఉదయం 9గంటలకు స్థానిక అయ్యప్ప గుడి సెంటర్ నుంచి జిల్లాలో ప్రవేశించే బస్సు యాత్ర సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అయ్యప్ప గుడి నుంచి ప్రారంభమై వేదాయపాలెం, కేవీఆర్ పెట్రోల్ బంకు, ఆర్టీసీ, వీఆర్సీ మీదుగా హరనాథపురం జంక్షన్‌కు చేరుకుంటుందని వివరించారు. అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి విగ్రహాన్ని రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆవిష్కరించిన అనంతరం బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, కూటమి నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రాష్ట్ర మీడియా ప్యానలిస్టు కర్నాటి ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ గూడూరు నెల్లూరు జిల్లాకు దగ్గరగా ఉందని ఆ ప్రాంత ప్రజలంతా గూడూరును నెల్లూరు జిల్లాలో చేర్చాలని ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారని, గతంలో జగన్‌మోహన్‌రెడ్డి, ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు కూడా మాట ఇచ్చి ఉన్నారని, ఇచ్చిన మాట ప్రకారం గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అన్ని జిల్లాల్లో ఆయన విగ్రహాలను ఆవిష్కరించడం జరుగుతుందని, అదే విధంగా నెల్లూరులో జరిగే విగ్రహావిష్కరణకు వేలాదిగా కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ యాదవ్, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్, బీజేపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుభాషిణి, జిల్లా కార్యదర్శి సృజన, మీడియా ఇన్‌చార్జి సి.శ్రీనివాసులురెడ్డి, జిల్లా కార్యదర్శి మేడేపల్లి రత్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో పేదలకు ప్రభుత్వ విద్య దూరం..!

– ఉపాధ్యాయుడు పాఠశాలకు రావడమే గగనం – జనార్ధనపురంలో దయనీయ పరిస్థితి

వింజమూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం, ఉపా ధ్యాయుల తీరుతో కడు పేద పిల్లలు ప్రభుత్వ విద్యకు దూర మవుతున్న దయనీయ పరిస్థితి వింజమూరు మండల ంలోని జనార్ధనపురం గ్రామంలో నెల కొంది. ఒక నాడు సుమారు 40, 50 మంది విద్యార్థులు, ఆరేడు మంది ఉపాధ్యాయులతో కళకళలాడిన ఈ ప్రభుత్వ పాఠశాల నేడు కేవలం ఇద్దరు ముగ్గురు విద్యార్థులతో వెలవెలబోతూ తన పూర్వ వైభవాన్ని కోల్పోతోంది.

ఉపాధ్యాయుడి రాక గగనంః

గ్రామంలో అధిక శాతం ఎస్సీ, బీసీ, ఎస్టీ వర్గాలకు చెందని కూలీ కుటుంబాలే ఎక్కువగా నివసిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలకు పంపలేని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలనే నమ్ముకున్నారు. అయితే, ఇక్కడ పని చేసే ఉపాధ్యాయుడు పాఠశాలకు రావడమే గగనంగా మారింది. మండలానికి దూరంగా ఉందనే భావనతో అధికారులు తనిఖీకి రారనే ఉద్దేశంతో ఉపాధ్యాయుడు తరచుగా పాఠశాలకు వెళ్లడం మానేశారు. దీంతో విద్యార్థులు చదువుకు దూరమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రైవేటు పాఠశాల వైపు పేదల చూపుః

ఈ పరిస్థితుల కారణంగా, ఇష్టం లేకపోయినా, కూలి పనులు చేసుకునే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపాల్సిన దుస్థితి ఏర్పడింది. 2021కి ముందు 40 మంది విద్యార్థులు ఉండగా, ఒక ఉపాధ్యాయుడు బదిలీపై 2023 సంవత్సరం వెళ్ళిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయుడి వ్యవహార శైలి కారణంగా విద్యార్థుల సంఖ్య ఐదు, ఆరు మందికి పడిపోయింది. నిబంధనలకు విరుద్ధంగా శనివారం ఎంఈఓ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ అటెండర్‌ను పాఠశాలకు వెళ్లాలని ఎంఈఓలు టు ఆదేశించడంతో అటెండర్ ఉపాధ్యాయుడు అవతారం ఎత్తి వచ్చిన నలుగురు విద్యార్థులకు బోధన చేస్తుండడం కొసమెరుపు. డిప్యూటేషన్ ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయుడు గత ఏప్రిల్‌లో జలదంకి మండలం వేములపాడుకు బదిలీ అయ్యారు. జనార్ధనపురంకు రిలీవర్‌గా ఏ ఉపాధ్యాయుడు రాకపోవడంతో ఆయన ఇక్కడే కొనసాగుతూ వేతనం మాత్రం జలదంకి మండలం నుంచి తీసుకుంటున్నారు. ఈ విషయం మండల విద్యాశాఖ అధికారులకు(ఎంఈఓ) తెలిసినప్పటికి వారు పట్టించుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతే కాక, నిబంధనలకు విరుద్ధంగా ఒక డిప్యూటేషన్ టీచరు ఉండాల్సి ఉండగా, ఎంఈఓ కార్యాలయంలోని ఔట్ సోర్సింగ్ అటెండర్‌ను డిప్యూటేషన్‌పై పాఠశాలకు పంపడం ఎంఈఓ మధుసూదన్‌రెడ్డి నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎంఈఓ వివరణ ః ఈ విషయంపై ఎంఈఓ మధుసూదన్‌రెడ్డిని వివరణ కోరగా, ఆయన మొదట కావలిలో స్పోర్ట్స్ జరుగు త ున్నాయని అక్కడికి వెళ్లాడని, ఆ తర్వాత ఆ ఉపాధ్యాయుడికి కడపలో యూనియన్ మీటింగ్ ఉందని జల దంకి ఎంఈఓ సెలవు మంజూరు చేశారని అందుకే పాఠశాల మూత వేయకూడదనే ఉద్దేశంతో తాము అటెం డర్‌ను పంపించినట్లు వివరించారు.ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయుడికి జలదంకి మండల కార్యా లయం వారు సెలవు మంజూరు చేశారని, తమ కార్యాలయానికి కేవలం సెలవు సమాచారం తెలియజేసి వెళ్లారని తెలిపారు.అయితే,ఉన్నతాధికారులకు తెలియజేసి త్వరలోనే మరో ఉపాధ్యాయుడిని నియమి స్తామని ఎంఈఓ మధుసూదన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాల ఉండి కూడా కూలినాళీ చేసుకుని ప్రైవేటు పాఠశాలలకు పంపాల్సిన దుస్థితి తమ గ్రామానికి పట్టిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దుత్తలూరు టీమ్‌పై 22పరుగులతో గెలుపొందిన కలిగిరి కింగ్స్‌టీమ్

కలిగిరి, డిశెంబర్13, ప్రభాతవార్త; ఉపాధ్యాయుల ఆటల పోటీల కార్యక్రమంకావలిలో జరుగు తుండగా దుత్తలూరు టీంపై కలిగిరి కింగ్స్‌టీమ్ 22 పరుగుల తేడాతో గెలుపొందింది. శుక్రవారం నుండి కావలి స్పోర్ట్స్ మైదానంలో ఉపాధ్యా యులకు ఆటల పోటీలు జరుగు తున్నాయి. ఈపోటీలలో కలిగిరి కింగ్స్ టీంకు దుత్తలూరు టీంకు డివిజనల్ స్తాయిలో జరిగిన లెవల్ ఉపాధ్యాయ పోటీలలో కలిగిరి టీం గెలుపొందింది. ఈసందర్భంగా గెలుపొందిన ఉపాధ్యాయ మిత్రులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

వీది కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

కలిగిరి, డిశెంబర్13, ప్రభాతవార్త; మం డల కేంద్రమైన కలిగిరిలో తిరుగు తున్న వీదిక ుక్కలకు కుటుంబ నియం త్రణ ఆపరేషన్లు చేయిస్తున్నట్లు కలిగిరి పంచా యిత కార్య దర్శి రవిచంద్ర తెలి పారు. శుక్రవారం కలిగిరి పంచాయి తీలోని కుక్కలకు కుటుం బనియ ంత్రణ ఆపరే షన్లు ఆయాశిబ్బంది ద్వారా చేయిం చారు. ఈసందర్భంగా పంచా యితీ కార్య దర్శి మాట్లాడుతూ జాయింట్ డైరక్టర్(ఎహెచ్)వారిఉత్తర్వులు మేరకు డాగ్ పౌండేషన్‌వారి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.ప్రజల ఇబ్బందులను గమనించి ప్రభుత్వం ఆదేశాలతో ఈకార్యక్రమం చేపట్టడం జరుగుత ందన్నారు. కుటుం బనియంత్రణ (ఏబిసిపో(గ్రాం)కింద వారానికి 4కుక్కల డాగ్ పౌండేషన్ వారు తీసుకెళ్లి కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయిస్తారన్నారు. దీనివల్ల గ్రామాలలో కుక్కల సంతతి తగ్గి ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయన్నారు.

దేవాలయాలే టార్గెట్‌గా వరుస దొంగతనాలు
పోలీసులకు సవాల్ విసురుతున్న చోరులు

కలువాయి డిసెంబర్ 13 ప్రభాతవార్త : దేవాలయాలనే టార్గెట్ చేస్తు మండలంలో దొంగ తనాలకు తెరలేపిన బృందాలు. పోలీసులకు సైతం సవాల్ విసురుతున్నారు. ప్రజలు సైతం ఆలయాలవద్ద కాపాలాకాస్తే పరిస్థితి వచ్చేంది. దేవుడికి భద్రతలేక భక్తుడి పరిస్థితి ఏమిటంటు పలువురు భక్తులు ప్రశ్నిస్తు న్నారు. స్థానిక రుక్మిణి పాండుం ంగస్వామి ఆలయంలో శుక్రవారం తెల్లవారు జామున చోరి జరిగింది.ఈ చోరిలో అమ్మవారి మం గళసూత్రలు ,హుండి చోరి గురై య్యాయి. అదేవిధంగా రుక్మిణి బాయి అమ్మవారికి అలంకరణ కోసం ప్రత్యేకంగా ఉంచిన గెల్లున ్గలను బంగారు నగలని ఆలయ తలుపులు సైతం పగలగొట్టి అపహరించుకొని వెళ్లారు.ఇటీవల కాలంలో శివాలయం నందు సిసి కెమెరాలు సైతం ధ్వంసం చేసి ఎటువంటి ఆనవాళ్ళు గుర్తు తెలియకుండా చోరి చేస్తుండడం సర్వత్ర చర్చీన్యాంశం అయింది. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరివీలించారు.

సామాజికవేత్త శరత్ బాబుకు హెచ్ డబ్ల్యు

కందుకూరు డిసెంబరు 13 ప్రభాతవార్త : జె ఏ లో స్థానం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, హ్యూమన్ వెల్ఫేర్ అండ్ జస్టిస్ అసోసియేషన్ డైరెక్టర్ పీయూష్ శర్మ.,ఢిల్లీ , వి. శరత్ బాబును పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్ గా హెచ్ డబ్ల్యు అండ్ జేఎలో నియమించారు. ఇందుకు సంబంధించిన అధికారిక ధృవపత్రంను శరత్ బాబుకు సంస్థ అంద జేశారు .ఈ సందర్భంగా పలువురు శరత్ బాబును అభినంది ంచారు. శరత్ బాబు కొన్ని దశాబ్దాలుగా సామాజిక సేవలో నిరంతరాయంగా పనిచేస్తున్నారు. రక్తదాతగా., గుప్తదాతగా, పేద విద్యార్థులకు పలు సేవలను అందించారు. ఇంతటి ఉదాత్తమైన వ్యక్తిని హ్యూమన్ వెల్ఫేర్ అండ్ జస్టిస్ అసోసియేషన్ లో పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్ గా నియమించబడటం వల్ల పేదలకు,అభాగ్యులకు మరింత విస్తృతమైన సేవలను అందించే అవకాశం శరత్ బాబుకు కలుగుతుందని ఆయన మిత్రులు,హితులు అంటున్నారు.

క్రీడల పట్ల ఆసక్తి, నాణ్యమైన విద్యాబోధనే తమ లక్ష్యం

నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త : విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచి, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేస్తున్నామని, నెల్లూరు రూరల్ మండలం సౌత్ మోపూరు, శ్రీపాద ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ రామ సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం శ్రీపాద పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత కార్యక్రమంలో భాగ ంగా ఆయన జ్యోతి ప్రజ్వలనతో స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. మార్చి ఫాస్ట్ నిర్వహించి కబడ్డీ, కోకో మొదలైన క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా రామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తమ పాఠశాలలో క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్రీడల వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్లకు, వాటిలో ఉండే ఆటలకు బానిసలు కాకుండా ఫిజికల్ గేమ్స్ వైపు దృష్టి సారించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. క్రీడల వల్ల కలిగే శారీరకదారుఢ్యం, మానసిక ఉల్లాసాన్ని విద్యార్థులకు సవివరంగా తెలియజేసి, వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. నాణ్యమైన విద్యా బోధన తమ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాలకొండలో ఆటోల బెడద ఘాట్‌రోడ్డులో తిరగబడ్డ ఆటో

వలేటివారిపాలెం డిసెంబరు 13, ప్రభాతవార్త : మండలంలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సన్నిధిలో ఆటోల బెడద ఎక్కు వగా ఉంది. కొండమీదకి ఇష్టారాజ్యంగా ఆటోలు నడుపుతున్నారు. పరిమితికి మించి ప్రయాణి కులను ఎక్కించుకుంటారు. అదిక రేట్లు వసూ లు చేస్తుంటారు. కొండమీదకి కొండకింద నుంచి 2.కి.మీ దూరం ప్రయాణించడానికి ఆటో చార్జీల కింద ఒక్కొక్కరి నుంచి రూ.30లు వసూ లు చేస్తుంటారు.దీంతో ప్రయాణికులు ఇబ్బ ందిపడుతున్నారు. ఈ నేపద్యంలో పలువురు ఆటో డ్రైవర్లు ఇష్టారా జ్యంగా నడుప్ుతుంటారు. ఇందులో బాగంగా శనివారం ఘాట్‌రోడ్డులో ఓ ఆటో బోల్తాపడింది. అందులో ప్రయాణిస్తున్న సుమారు 10మందికి స్వల్పగాయాలైనాయి.క్షతగాత్రలంతా పామూరు ప్రాంతానికి చెంది నవారు. స్వల్పగాయాలు కావడంతో ఊపిరిపీల్చుకున్నారు.

శాంతమ్మను వరించిన గ్రంధాలయ చైర్మన్ పదవి

ఉదయగిరి, డిసెంబర్ 13, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పదవి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేకపాటి శాంత కుమారికి దక్కడం పట్ల ఉదయగిరి డెవలప్‌మెంట్ ఫోరం హర్షం వ్యక్తం చేసింది. ఆ సంస్థ ప్రతినిధులు వి.శ్రీరామచంద్ర మూర్తి, ఎండీ ఖాజా ఈ సందర్భంగా ఆమెకు అభినందులు తెలుపుతూ జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్ష పదవి ఒక మహిళను వరించడం ఇదే ప్రథమమని తెలిపారు. అంతే కాక ఉదయగిరి ప్రాంతానికి చెందిన వ్యక్తికి దక్కడం ఇది రెండో సారని అంతకు ముందు ఉదయగిరికి చెందిన ఎండీ లియాఖత్ ఈ పదవి పొందివున్నారని తెలిపారు. ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సతీమణిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆమె చురుకుగా పాల్గొని ఉన్నారని చెప్పారు. మెట్ట ప్రాంతానికి చెందిన మహిళకు తగిన ప్రాధాన్యత లభించడం శుభ పరిణామమన్నారు. విద్యావంతురాలైన శాంతమ్మ జిల్ల గ్రంధాలయ సంస్థను సమర్థవంతంగా నిర్వహించగలదని, గత ఆరేళ్లుగా చతికిలపడిన జిల్లాలోని శాఖా గ్రంధాలయాలను శాంతమ్మ పునరుజ్జీవం కల్పిస్తారని వారు ఆశాభావం వ్యక్త పరిచారు. జిల్లాలోని 61 శాఖా గ్రంధాలయాలలో సగానికి పైగా లైబ్రేరియన్ పోస్టులు గత కొన్నేళ్లుగా ఖాళీగా ఉన్నాయని, భవన వసతి సౌకర్యాలు, కాంపిటేటివ్ పుస్తకాల కొరత తీర్చాలని వారు కోరారు. గ్రంధాలయాల సెస్సు ద్వారా వచ్చే రాబడిని పెంచే మార్గాలు అన్వేషించిజిల్లా గ్రంధాలయ సంస్థ ప్రతిష్టను ఇనుమడింప చేయాలన్నారు. అలాగే బుక్ డిపాజిట్ కేంద్రాల నిర్వహణ అనంతరం వాటి పనితీరు జిల్లాలో 300 పైగా బుక్ డిపాజిట్ కేంద్రాలు నడుస్తున్నాయని సమాచారం ఆ శాఖ చైర్మన్ వీటిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

లోక్ అదాలత్ తో కేసుల పరిష్కారం

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 13, ప్రభాతవార్త : జిల్లా కోర్టు భవనము లో శనివారం నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది. ఇందుకుగాను నెల్లూరుకు సంబ ంధించి 12 బెంచీలు గూడూరు కు సంబంధించిన రెండు కావలికి సంబంధించి మూడు ఆత్మకూర్ కు సంబంధించి రెండు వెంకటగిరి కి సంబంధించి 1 సూళ్లూరుపేటకు సంబంధించి 1 కోటకు సంబంధించి 1 నాయుడుపేట బెంచ్ 1 ఉదయగిరి 1 మొత్తం నెల్లూరు జిల్లా మొత్తం నందు 26 బెంచ్ లను ఏర్పాటు చేయడం జరిగింది ముందుగా జిల్లా కోర్టు ఆవరణమునందు నెల్లూరు జిల్లా జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సిటిజెడ్ కే వాణి ఆధ్వర్యంలో ఈరోజు ముందుగా లైటింగ్ ఆఫ్ ల్యాంప్ జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల , జాయింట్ కలెక్టర్ ఎం వెంకటేశ్వర్లు కమిషనర్ వైవో నందన్ అయ్యప్ప రెడ్డి బార్ కౌన్సిల్ ఆఫ్ మెంబెర్ వేనాటి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వారు ఇన్సూరెన్స్ కంపెనీ వారు బిఎస్ఎన్ఎల్ కంపెనీ వారు పాల్గొని విరివిగా వారి వారి కేసు లను పరిష్కారం చేసుకున్నారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి సివిల్ కేసెస్ 183 క్రిమినల్ కేసెస్ 42, 847 ప్రీ లిటిగేషన్ కేసెస్ మున్సిపల్ ఆఫీస్ కు సంబంధించి 15,588 టోటల్ 58,616 కేసులు పరిషా ్కరం చేయడం జరిగింది. స్టేట్ వైస్ మనము ఫస్ట్ ర్యాంకు సాధించడం జరిగింది.

15న వెంకటాచలం తాలూకా ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 13, ప్రభాతవార్త : ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ వెంకటాచలం తాలూకా ఎన్నికలు స్థానిక ఎన్‌జిఓ భవన కార్యాలయంలో ఈ నెల 15వ తారీఖున ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని ఎన్నికల అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఎన్నికల అధికారిగా ఎస్‌కె బషీర్, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా రమణ య్య,అలాగే అబ్జర్వర్‌గా ఎల్. పెంచలయ్యలను జిల్లా కార్యవర్గం నియమించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం తాలూకా యూనిట్ కు సంబంధించి, 15వ తారీకు న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలి పారు. వెంకటాచలం తాలూ కా యూనిట్ పరిధిలోని ఏపీ ఎన్జీజీవోస్ ఉద్యోగులు సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నెల్లూరులో టీడీపీలోకి క్యూకట్టిన వైసీపీ కార్పొరేటర్లు

నెల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవా్త -వైద్యం : టీడీపీలో చేరిన వైసీపీ నగర అధ్యక్షుడు బొప్పల శ్రీనివాసులు యాదవ్. పార్టీ కండువా కప్పి సాదం ంగా ఆహ్వానించిన మంత్రి నారాయణ. వైసీపీ నగర అధ్యక్షుడిగాను, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్‌గాను ఉన్న 37వ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసులు యాదవ్. ఈనెల 18న మేయర్ పై అవిశ్వాస తీర్మాణానికి ముందు మంత్రి నారాయణ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్న వైసీపీ కార్పొరేటర్లు. వైసీపీ నగర అధ్యక్షుడే పార్టీ మారిపోవడంతో అయోమయంలో పడిపోయిన పార్టీ నాయకులు. నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ చేస్తున్న అభివృద్ధి కారణంగానే తాము తెలుగుదేశంలోకి వచ్చామని చెబుతున్న వైసీపీ కార్పొరేటర్లు. ఈ రోజు ఉదయమే మంత్రి నారాయణ సమక్షంలో పార్టీలో చేరిన 42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా. శ్రీనివాసులు యాదవ్ వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కార్పొరేటర్. మంత్రి నారాయణ, రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి చేస్తున్న అభిశృద్ధి చూసి టీడీపీలో చేరాను. నేను వైసీపీలో ఉన్నప్పటికి మంత్రి నారాయణ నాకు అనేక రకాలుగా సహాయం చేశారు. ఎప్పుడు పార్టీ మారాలని నన్ను అడగలేదు. నేను స్వచ్ఛందంగానే వైసీపీ నుంచి టీడీపీలో చేరాను. మిగిలిన 11 నెలల పదవీ కాలంలో నగర అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతో టీడీపీలో చేరాను. నేను పార్టీ మారడం వెనుక ఎవరి ప్రోద్బలం లేదు. వేమయర్‌పై అవిశ్వాస తీర్మానం గెలిచి తీరుతామని సంపత్ కుమార్ టీడీపీ అధికార ప్రతినిధి తెలిపారు. నెల్లూరు మేయర్ స్రవంతి ఎప్పుడూ మేయర్‌గా వ్యవహరించడం లేదు. రాజకీ యాలు వేరు.అభివీద్ధి వేరు అని మంత్రి నారాయణ చెప్పారు. కార్పొరేటర్లు స్వచ్ఛందంగా పార్టీ మారి నగర అభివృద్ధి చేసుకోవాలని

బీసీ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై బీసీ సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్‌కు వినతిపత్రం

నెల్లూరు సిటీ, డిసెంబర్ 13, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బీసీ ప్రభుత్వ హాస్టళ్లలో నెలకొన్న తీవ్రమైన సమస్యలపై తక్షణచర్యలు తీసుకోవాలని కోరుతూ, ఆంధ్రప్రదేశ్ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దులూరు సుభాష్ యాదవ్ శనివారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ బీసీవెల్ఫేర్ డిపార్ట్మెంట్ అదనపు డైరెక్టర్ చంద్రశేఖర్ రాజుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మద్దులూరు సుభాష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హాస్టళ్లలో భవనాల దుర్వస్థితి, నాసిరకం ఆహారం, వార్డెన్ల కొరత, స్కాలర్షిప్ మెస్ బిల్లుల రీయింబర్స్‌మెంట్ ఆలస్యం, ప్రాథమిక వసతుల లోపం, గర్ల్స్ హాస్టళ్లలో భద్రతా సమస్యలు, వైద్య సదుపాయాల లేమి వంటి అనేక సమస్యలు విద్యార్థుల భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. ప్రధానంగా పాత భవనాలు ప్రమాదకర స్థితిలో ఉండటం, నాసిరకం బియ్యం, కూరగాయలతో మెస్ నడవటం, ఆర్ఓ త్రాగునీటి ప్లాంట్లు పనిచయకపోవడం, మంచాలు, ప్యాన్లు, లైట్లు, చదువుకునే టేబుల్ లేకపోవడం, హాస్టళ్లలో శాశ్వత వార్డెన్లు లేకపోవడం, గర్ల్స్ హాస్టళ్లలో సిసి కెమెరాలు, భద్రతా సిబ్బంది లేకపోవడం, నెలల తరబడి స్కాలర్షిప్‌లు, మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉండటం వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. బీసీలు సామాజికంగా, ఆరికంగా వెనుకబడిన వర్గమని, వారి విద్యకు బీసీ హాస్టళ్లు కీలకమైన ఆధారమని, అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు కన్నా వెంకట్ ముదిరాజ్, విజయవాడ నగర బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోపి రాజు తదితర నాయకులు పాల్గొన్నారు

నూరుశాతం ఫలితాల సాధనే ధ్యేయంగా ముందుకు సాగాలి

కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త : పదవ తరగతి విద్యార్థులు రానున్న పరీక్షల్లో నూరు శాతంఫలితాలు సాధించాలనే ధ్యేయంగా ముందుకు సాగాలని ఎంఈవో-2 వై. వెంచుల క్ష్మమ్మ అన్నారు. కోవూరులోని పీఆర్ఎన్ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం ఆమెపదవతరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా వంద రోజుల ప్రణాళికను రూపొందించిందని దానిని ఒక ప్రణాళికబద్ధంగా విజయవంతం చేసేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తగు చొరవ తీసుకోవాలన్నారు. విద్యార్థులు కూడా ఈ వంద రోజుల పాటు క్రమం తప్పకుండా క్లాసులకు హాజరైతే నూరుశాతం ఫలితాలు సాధించవచ్చాన్నారు. అనంతరం పరీక్షలకు సంబంధించి పలు మెళకువలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సోఫియా కిరణ్మయి, ఉపాధ్యాయులు ఉన్నారు.

మండల స్థాయి క్రికెట్ జట్టు విజయకేతనం

కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త: నెల్లూరులోని కనుపర్తిపాడు క్రీడా ప్రాంగణంలో శనివారం ఉపాధ్యాయులకు సంబంధించి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో కోవూరు మండల ఉపాధ్యాయుల జట్టు, వెంకటాచలం ఉపాధ్యాయుల జట్టు పోటీ పడ్డాయి. ఇందులో మొదటగా బ్యాటింగ్ చేసిన వెంకటాచలం జట్టు 15 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది. అందుకు ధీటుగా కోవూరు మండల ఉపాధ్యాయుల జట్టు 14.5 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 105 పరుగులు సాధించి విజయం సాధించింది. సెమీ ఫైనల్‌లో తోటపల్లి గూడూరు ఉపాధ్యాయుల జట్టు కోవూరు జట్టుతో ఆదివారం పోటీ పడనుంది.

ఎస్సైను అభినందించిన బీజేపీ నేతలు

కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త : కోవూరు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ముత్యాల రావును శనివారం మండల బీజేపీ అధ్యక్షులు పోలిశెట్టి సుబ్బారావు ఆధ్వర్యంలో బీజేపీ నేతలు కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు.మాజీఅధ్యక్షుడు రఘురామయ్య,వంశీ,బీజేపీనేతలు ఉన్నారు.

శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త : మాజీ ప్రధాని, భారత రత్న గ్రహీత అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతి జిల్లాలో కాంస్య విగ్రహం ఏర్పాటులో భాగంగా జరుగుతున్న దివస్ బస్సు యాత్రను విజసయవంతం చేసేలా చర్యలు తీసు కుంటున్నట్లు మండల బీజేపీ అధ్యక్షు డు పోలిశెట్టి సుబ్బారావుఅన్నారు. స్థానిక కన్యకాపరమేశ్వరి మండపం ప్రాంగణంలో మోడీజీ సుపరిపాలన దివస్ బస్సు యాత్రపై ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. మాజీ అధ్యక్షుడు రఘురామయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివస్ బస్సు యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఇంధన పొదుపు వారోత్సవాలు విజయవంతం చేయాలి

కోవూరు, డిసెంబరు 13ప్రభా తవార్త : డిసెంబర్ 14 నుంచి 20వ తేది వరకు నిర్వహిస్తున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను విజయ వంతం చేసేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఏఈలు గిరి, తదితరులు మాట్లాడుతూ అవసరానికి మించి విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, సాంకేతిక పరమైన ఉత్తమ పద్ధతుల ద్వారా ఇంధన సామర్థ్యాన్ని పెంచడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొం దించడానికే ఈ వారో త్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో ప్రజలు పూర్తిస్థాయిలో భాగస్వాములు కావాలని ఈ సంద ర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, కోవూరు , ఇనమడుగు ట్రాన్స్‌కో ఏఈలు రాజా, ఉన్నారు.

రథయాత్రలో సేవకులుగా ఆర్ఎస్ఆర్ విద్యార్థులు

బిట్రగుంట డిసెంబర్ 13 ప్రభాతవా ర్త బోగోలు మండలం కడనూ తల గ్రామంలో గలరా మిరెడ్డి సుబ్బారా మిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎ స్ఎస్ విద్యార్థులు శనివారం నాడు కావలిలో జరిగిన పదవ రథ యా త్రలో సేవకులుగా పాల్గొన్నారనీ కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థు లు స్పెషల్ క్యాంపులో భాగంగా 4వ రోజు రథయాత్ర లో స్వచ్ఛంద సేవలుగా ప్రారంభము నుండి ము గింపు వరకు పాల్గొని భక్తులకు ఎలాంటి ఆ సౌకర్యం కలవకుండా సౌకర్యాలు కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సముద్రతీరాన గుర్తు తెలియని మృతదేహం

బిట్రగుంట డిసెంబర్ 13 ప్రభాతవా ర్త బోగోలు మండలం జువ్వలదిన్నె హార్బర్ కు ఉత్తరంగా గల పాత టెంకాయచెట్ల పాలెం సముద్రం ఒడ్డున సుమారు 24 నుండి 26 సంవత్సరాల వయస్సుగల గుర్తు తెలియని మగ వ్యక్తి చనిపోయి ఉన్నట్లు రెవిన్యూ సిబ్బంది గుర్తించారు.ఈ మేరకు జువ్వల దిన్నె రెవిన్యూ కార్యదర్శి నక్కా బాల నరసింహం సదరు ప్రదేశానికి వెళ్లి చూడగా మృతుడు ఒంటిపై బులుగు రంగు జీన్స్ ధరించి, చర్మం అంతా ఎర్రగాకమిలిపోయి,శరీరం ఉబ్బిపోయి, అక్కడక్కడా చర్మం ఊడిపోయి ముఖం గుర్తుపట్టలేని విధంగా ఉంది. దీంతో బిట్రగుంట పోలీసులకు సమాచారం అందించారు. బిట్రగుంట ఎఎస్ఐ కోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మెగా లోక్ అదాలత్‌లో 5233 కేసుల పరిష్కారం

కావలి,డిసెంబరు13ప్రభాతవార్త కావలి మండల లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో మెగాలోక్ అదాలత్ కార్యక్రమం శనివారం కావలి పట్టణంలోని కోర్టు భవనాల సముదాయం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోక్ అదాలత్ చైర్మన్, కావలి సీనియర్ సివిల్ జడ్జ్ ఎ.గీతా వాణీ పాల్గొని మాట్లాడారు. లోక్ అదాలత్‌లో కోర్టులో పెండింగ్‌లో వున్న కేసులు, కుటుంబ వివాద కేసులు, బ్యాంకు బకాయి కేసులు, సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్ కేసులు పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ఈ అదాలత్ మరియు మీడియేషన్ ద్వారా చేసుకుంటే ఖర్చులు, సమయం ఆదా అవుతుందని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఇ.సుధాకర్, అడిషనల్ జుడిషియల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ జి. విక్రం సిన్హా, కలసి సుమారు 5233 సివిల్, క్రిమినల్, చెక్కు బౌన్స్ పియల్సి, యాక్సస్ బ్యాంకు,కేసులు పరిష్కరించి సుమారు 1,22,89,561 రూపాయిల నగదును కూడా పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షుడు కె. చక్రపాణి, ఏ.పి.పి మృదుల, సభ్యులు ఐ.సాయి ప్రసాద్,పి.సునీల్ కుమార్ సింగ్,జయలక్ష్మీ. న్యాయవాదులు యస్.కెనడి. జగన్ మోహన్ రావు, ఎ. ప్రసాద్ రెడ్డి, కె.శ్రీనివాసుల రెడ్డి,కలీం అహమద్ రోజ్దార్, రాజేంద్ర వరప్రసాద్, బాబు రావు, పి.వి.రమణా రెడ్డి, బాలాజీ, ప్రసన్న కుమార్, శ్రీదేవి,జ్యోతి, మనోరమ, జూనియర్ న్యాయవాదులు పోలీసులు, వివిధ బ్యాంకు బాధ్యులు, లోక్ అదాలత్ సభ్యులు యం. మాలకోండా రెడ్డి, కోర్టు సిబ్బంది. కక్షిదారులు పాల్గొన్నారు.

దేవదాయ ధర్మదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానము
మాలకొండ, వి.వి.పాలెం మండలం, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా
టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన తేది 14.12.2025

వ.నెం.	వివరములు	టెండరు విధము	టెండరు కాలము
1	శ్రీ స్వామివారి దేవస్థానమునకు అవసరమైన వస్త్రములు కొనుగోలు చేయుటకు	సీల్డు టెండరు	తేది. 01.01.2026 నుండి 31.12.2026 (ఒక సంవత్సరంనకు)
2	ఆవుల ఎరువు (పేద)	బహిరంగ వేలము	
3	దేవస్థానము వద్ద ఉన్న మిశ్రమ ధాన్యము అమ్మకము (కె.జి. ఒక్కింటి (ప్రకారం)	సీల్డు టెండరు కమ్ బహిరంగ వేలము	
4	దేవస్థానము నందు పనికి రాని నిరుపయోగముగా వున్న నెయ్యి డబ్బాలు, పెరుగు డబ్బాలు, ప్లాస్టిక్ వస్తువులు, ఇనుము సామాగ్రి (స్క్రాప్) మరియు పాత బీరువా, ఎలక్ట్రికల్ సామాన్లు ఇత్తడి మరియు వివిధ రకముల వస్తువులు	బహిరంగ వేలము	

తేది 30.12.2025 బుధవారం ఉదయం గం॥ 11.00 లకు దేవస్థాన కార్యాలయము నందు సీల్డు టెండరు కమ్ బహిరంగ వేలము నిర్వహించబడును. ఇతర వివరముల కొరకు దేవస్థాన కార్యాలయము నందు సంప్రదించగలరు.
శ్రీ స్వామి వారి సేవలో... ఉప కమిషనర్ & కార్యనిర్వహణాధికారి, మాలకొండ

గ్రామాల్లో సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

- బ్యాల వివాహాలు ప్రోత్సహించకండి

కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో సమస్యల పరిష్కారంపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ టి. పార్వతి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కా ర్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఈ సీజన్‌లో ఎక్కడా మంచినీరు ఇబ్బందులు తలెత్తకుండా మరమ్మతులు ఉంటే వాటికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలు జరగకుండా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, గ్రామ స్థాయిలో నాయకులు, సంబంధిత అధికారులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ కోవూరు మండలంలో మొత్తం 19 ఓవర్ హెడ్ ట్యాంకులు ఉన్నాయని, వాటికి సంబంధించి క్లోరినేషన్‌కు గానూ 4 వేలు వ్యయం చేసి పరికరం ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అదేవిధంగా మండలంలో ఎక్కడైనా గిరిజనులు నేటికీ ఆధార్ కార్డు లేకపోతే అటువంటి వారిని గుర్తించి వారి కొరకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీ సభ్యులు తమకు నేటికీ గౌరవ వేతనం రాలేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా పలు పాఠశాలల్లో గుడ్లు సక్రమంగా రావడం లేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గాంధీ సంఘం ప్రాంతంలో 18 నెలలుగా వాటర్ ప్లాంట్ మూసివేయడం జరిగిందని, దీనిపై సంబంధిత అధికారులు సమాధానం ఇవ్వాలని ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్ పట్టుబట్టారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో శారద, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పక్కా ఇళ్ళు నిర్మాణం కొరకు పరిశీలన

విడవలూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త : మండలంలోని ప్రధా నమంత్రి ఆవాస్‌యోజన గ్రామీణ పథకంచే విడవలూరు గ్రామ పం చాయితీ యలగాలమ్మగుంట కాలనీలో నూతన పక్కా గృహాలు ఏర్పాటుకు గృహ నిర్మాణశాఖ అధికారులు శనివారం పరిశీలన చేశా రు. పిఎఏవైజి ద్వారా గృహనిర్మాణం కసం ఆర్థికసాయం ఉం టాయని ప్రజలకు వివరించారు. ఇంటింటికి తిరిగి అర్హులైన లబ్ధి దారుల వద్ద పూర్తి సమాచారం స్వీకరించారు. డిఈఈ వెంకట రత్నం, ఎంఐసి సాయికుమార్, వర్క్‌ఇన్స్‌పెక్టర్ రవిబాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ ప్రాంగణం "రైతన్నా మీకోసం" సమావేశం

ఆత్మకూరు,డిసెంబరు13ప్రభాతవార్త: ఆత్మకూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో నూతనంగా ఎంపికైన కమిటీ ,అధికారులతో ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు సమావేశం జరుగుతుందని ఎఎంసి నూతన ఎఎంసి అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు తెలిపారు. ఆత్మకూరులోని ఎఎంసి అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ఆత్మకూరు నియోజకవర్గ రిధిలోని అన్ని వ్యవసాయ సహకార పరవతి సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, అన్ని సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వ్యవసాయ మార్కెటింగ్ సాగునీటిసంఘాల అధ్యక్షులు , ఉపాధ్యక్షులు, వ్యవసాయ , మార్కెటింగ్, సాగునీటి సరఫరా , ఇంజనీరింగ్ అధికారులతో రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో రైతన్నా మీకోసంప్రత్యేక సమావేశం జరుగుతుందని జనార్ధన్‌నాయుడు తెలిపారు.

రౌడీ షీటర్ పై పీడీ యాక్ట్ నమోదు

నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 13, ప్రభాతవార్త: నగరంలోని రౌడీషీటర్ల ఏరివేత క్రమంలో భాగంగా శనివారం మరో రౌడీషీటర్ పై పోలీసులు పిడి యాక్ట్ నమోదు చేశారు. స్థానిక సెట్టిగుంట రోడ్డు ప్రాంతానికి చెందిన భాను విష్ణువర్ధన్ అనే వ్యక్తిపై బాలాజీ నగర్ పోలీస్టేషన్లో రౌడీషీట్ ఉంది నవోదయఅనే వ్యక్తిపై బాలాజీ నగర్ పోలీస్టేషన్లో రౌడీషీట్ నమోదై ఉంది. ఇతనిపై పోలీస్ స్టేషన్లో పరిధిలో తొమ్మిది కేసులు నమోదయి ఉన్నాయి. ఇతనిపై పిడి ఆక్ట్ నమోదు చేయడంతో ఇతన్ని జిల్లా కేంద్ర కారాగారం నుండి కడప సెంట్రల్ జైలుకు తరలించారు.

అంకమ్మతల్లి ఆలయగోపుర నిర్మాణం

వలేటివారిపాలెం డిసెంబర్ 13, ప్రభాతవార్త మండలంలో చుండి గ్రామంలో వెలసి ఉన్న శ్రీఅంకమ్మ తల్లి వారు గత కొన్నివందల సంవత్సరములుగా నిత్యం పూజలందుకుంటుంది. ఈ ఆలయానికి చుండి గ్రామ పెద్దలు గోపురానికి కొంత బడ్జెట్ కేటాయిచ్చి గోపురం కడుతున్నారు.ప్రజల ఆకాంక్ష మేరకు గోపురం కట్టటంను ప్రజలు స్వాగతిస్తున్నారు. దేవస్థానం కమిటీ పర్యవేక్షణలో పనులు నిర్వహిస్తున్నారు.

పేదలపై బలవంతపు నీటి పన్నులు ఆపాలి

కావలి,డిసెంబరు13ప్రభాతవార్త పేదలపై బలవంతపు నీటి పన్నులను నిలుపుదల చేయాలని సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య కోరారు. కావలి మండలం లీగల్ సర్వీస్ కమిటీ వారికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం కోర్టు భవనాల సముదాయం నందు జరిగిన మెగా లోక్ ఆధాలత్‌లో వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కావలి పట్టణంలో మునిసిపాలిటీ అధికారులు వేలాది రూపాయిల నీటి పన్నులను వేసి అవి చెల్లించాలని సర్వీస్ ఛైర్మన్ ద్వారా ప్రజలకు నోటీసులు ఇవ్వడం చాలా అన్యాయమని తెలియచేశారు. పట్టణములోని పేదలకు గతంలో జాతియ మురికివాడల అభివృద్ధి పధకం కింద దారిద్ర రేఖకు దిగువగా వున్న పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన మంచినీటీ కుళాయి కనెక్షన్‌లు తీసుకున్న పేదలకు ఇప్పుడు మున్సిపల్ అధికారులు వేలాది రూపాయిల నీటి బకాయిలు వున్నారని నోటీసులు ఇవ్వడం అశ్యర్యం కలగచేస్తుందన్నారు. పేదలు వేలాది రూపాయిల్లో నీటి పన్నులు చెల్లించలేని పరిస్థితిలో వున్నారని రోజువారి కూలి పనులు చేసుకోని కుటుంబాలను పోషించుకోనే పేదలని వేల రూపాయిల నిటి పన్నులుచెల్లించాలని అధికారులు ఒత్తిడి చేస్తే మరిన్ని ఇబ్బందులకు గురై అప్పుల పాలయ్యే ప్రమాదం వుందని తెలిపారు.ఈ విషయంపై పరిశీలన నిర్వహించి పేదలు నివసించే ప్రాంతాలలో నీటి పన్నులు రద్దు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై.కృష్ణ మోహన్, బి.క్రిష్ణయ్య, ప్రజా సంఘాల నాయకులు, మధు, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు విద్యా ఉపకరణాల పంపిణీ

కావలి,డిసెంబరు13ప్రభాతవార్త కావలి రూరల్ మండలం,సిరిపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు చిడిపోతు యలమందయ్య, నాలుగో వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీహరి బాబు శనివారం రూ.30వేల విలువ కలిగిన విద్యా ఉపకరణాలు, పలకలు, నోటు పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు, పెన్నులు, పెన్సిల్లు, బలపాలు తదితర వస్తువులను వితరణ చేయడం జరిగింది. నాయుడు రాంప్రసాద్ మాట్లాడారు. విద్యార్థులకు కావలసిన ఉపకరణాలను శ్రీహరిబాబు అందించడం సంతోషంగా వుందని విద్యార్థులు అందరూ శ్రద్ధగా చదివి ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐ.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నళిని గ్రేస్, బాస్కర నారాయణ, శ్రీనివాసులు నాయుడు, మంజువాణి, గ్రామ పెద్దలు దయాకర్ నాయుడు, జాలరావు, ట్రస్ట్ ప్రతినిధులు బూచి మధుసూధన్ రావు, శ్యామూల్ తదితరులున్నారు.

రైల్వే ఎల్ సి గేట్ ఆరు రోజులపాటు మూత

బిట్రగుంట డిసెంబర్ 13 ప్రభాతవార్త విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర పాలెం బిట్రగుంట రైల్వే స్టేషన్ల మధ్య146 రైల్వే ఎల్ సి గేటు ఈనెల 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.శ్రీ వెంకటేశ్వర పాలెం రైల్వే స్టేషన్ యార్డులో అత్యవసర మరమ్మతుల కారణంగా గేటు మూత వేస్తున్నట్లు పేర్కొన్నారు. కావున ప్రజలు వాహనదారులు ఈ విషయాన్ని గమనించి ప్రత్యామ్నాయ మార్గాలైన రైల్వే ఎల్ సి గేట్లు144,148 అలా ద్వారా వెళ్లి తమకు సహకరించాలని కోరారు.

బోగోలు చెరువు కలుజు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి



బిట్రగుంట డిసెంబర్ 13 ప్రభాతవార్త మండల కేంద్రమైన బోగోలు చెరువు కలుజు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు యాదవ్ డిమాండ్ చేశారు. మండల పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు బ్రిటిష్ హయాంలో కట్టిన కలుజు గోడలను అధికారపార్టీకి చెందిన కొందరి వ్యక్తుల అండదండలతో ధ్వంసం చేశారని దీనిపై నీటి సంఘాలకు చెందిన ప్రతినిధులు, అధికారులు ఎందుకు పోలీస్ కేసు నమోదు చేయకుండా మౌనంవహిస్తున్నారని ప్రశ్నించారు. బోగోలు చెరువులో అక్రమ కట్టడాలు కట్టిన వారికి అధికార పార్టీలోని కొంతమంది నేతల అండదండలు ఉన్నాయని అందుకే వారు ఏమి చర్యలు తీసుకోలేకపోతున్నారని ప్రజలు భావిస్తున్నారని విమర్శించారు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు.విలేకరుల సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు ఏకే సుందర్‌రాజ్, పార్టీ సీనియర్ నేతలు తుమ్మల రమణయ్య నాయుడు, మేకల శ్రీనివాసులు,గోపిశెట్టి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

రమణమ్మ పార్థివ దేహానికి ఎమ్మెల్యే నివాళులు

కావలి,డిసెంబరు13ప్రభాతవార్త కావలి రూరల్ మండలం, రాజువారి చింతల పాలెం గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పంకు తాతయ్య తల్లి రవణమ్మ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి వారి నివాసానికి శనివారం వెళ్లి ఆమె పార్థివ దేహాన్ని దర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రవణమ్మ కుటుంబ సభ్యులను పరమార్శించి ఎల్లప్పుడూ అండగా వుంటానని భరోసా కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. టీడిపి కావలి రూరల్ మండలం అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, మాజీ సర్పంచ్ గుంటూరు మల్లిఖార్జున, స్థానిక టిడిపి నాయకులు తదితరులున్నారు.

ఎమ్మెల్సీని కలిసిన నేతలు

వలేటివారిపాలెం డిసెంబరు 13, ప్రభాతవార్త వలేటివారిపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 13, ఉమ్మడి ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాల ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, కుప్పం నియోజకవర్గం ఇన్చార్జి కంచర్ల శ్రీకాంత్‌ను ఆయన నివా సములో వలేటివారిపాలెం మం డలంలోని నూకవరం తెలుగు దేశం పార్టీనాయకులు దాచర్ల వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం, నెల్లూరు జిల్లాల క్రైమ్ కౌంటర్ దినపత్రిక ఇన్చార్జి కంచర్ల మల్లికార్జున రావు పాటు పలువురు ఉన్నారు.

ఆర్‌డిఎస్ఎస్ పథకంతో రైతులకు, వినియోగదారులకు నిరంతర విద్యుత్

తోటపల్లి గూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త ఆర్‌డిఎస్ఎస్ పథకం ద్వారా రైతాంగానికి, సాధారణ వినియోగదారులకు విస్తృత స్థాయిలో విద్యుత్ ప్రయోజనాలు కలుగుతున్నాయని కన్సక్షన్ డివిజనల్ ఇంజనీర్ సురేష్ తెలిపారు. శనివారం తోటపల్లి గూడూరు మండలంలోని విలుకానిపల్లి గ్రామంలో కోడూరు విద్యుత్ సబ్‌స్టేషన్ సహాయ ఇంజనీర్ ప్రతాప్‌తో కలిసి పథకం కింద జరుగుతున్న విద్యుత్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజనీర్ సురేష్ మాట్లాడుతూ బ్రేకింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టడం ద్వారా రైతులకు, వినియోగదారులకు ఇరవై నాలుగు గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు వీలవుతోందన్నారు. విలుకానిపల్లి గ్రామంలో ఆర్‌డిఎస్ఎస్ పథకాన్ని విజయవంతంగా అమలు చేసిన అనంతరం, మిగిలిన ప్రాంతాల్లో కూడా ఈ విధానాన్ని అంచెలంచెలుగా అమలు చేస్తామని తెలిపారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, నష్టాలను తగ్గించడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్

టౌన్ ఫస్ట్ సాధించిన నలంద ఒలింపియాడ్ విద్యార్థులు

కావలి, డిసెంబర్ 13, ప్రభా త వార్త: స్థానిక గొల్లమూడివారివీధిలో ఉన్న నలంద ఒలింపియాడ్ స్కూల్ నందు ఇస్కాన్ ఫౌండేషన్ వారు నిర్వహించిన డ్రాయింగ్ అండ్ కలరింగ్ కాంపిటీషన్‌లో న లంద ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించడం జరిగింది. డ్రాయింగ్ కాంపిటీషన్‌లో ఆకుల సాయిపార్థివ్, కలరింగ్ కాం పి టీషన్లో పల్లపు అక్షయ లు టౌన్ ఫస్ట్ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను శనివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి చేతుల మీదుగా సత్కరించి మాట్లాడారు. ప్రతి సంవత్సరం ఇస్కాన్ ఫౌండేషన్ వారు విద్యార్థులకు నిర్వహిస్తున్న చిత్ర లేఖనంపై పిల్లలో దాగి ఉన్న జిజ్ఞాసను నలంద ఒలింపియాడ్ స్కూల్ యాజమాన్యం గ్రహించి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని పాఠశాల యాజమాన్యాన్ని అభినందించడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ ఎం.డి. వసీం, పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయనీ,ఉపాధ్యాయులకు డివిజన్ స్థాయి క్రికెట్ త్రో బాల్ ఆటల పోటీలు

నంగం డిసెంబర్ 13 ప్రభా తవార్త నంగం మండలం కొరిమెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘ నంగా ఉపాధ్యాయ ని,ఉపాధ్యా యులకు డివిజన్ స్థాయి క్రికెట్ త్రోబాల్ ఆటల పోటీలు ప్రారంభం అయ్యాయి.క్రికెట్‌త్రోబాల్ పోటీ లను డిప్యూటి డిఇఒ జానకిరామ్ ప్రారంభించారు. ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు ఈ పోటీలలో ఉత్సహంగా పాల్గోన్నారు.

శ్రీనివాసుల రెడ్డి పోటీ ఖాయమా!

తోటపల్లి గూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త సర్వేపల్లి నియో జకవర్గం, తోటపల్లి గూడూరు మండలం లోని కోడూరు మేజర్ పంచా యతీ బిట్-1 ప్రాదేశిక నియోజకవర్గం (ఎంపీటీసీ) రానున్న పంచాయతీ ఎన్నికల్లో జనరల్ కేటగిరీకి కేటాయించే అవకాశాలు ఉన్నట్లు సమా చారం. గత ఎన్నికల్లో బీసీ, ఎస్టీ కేటగిరీలకు రిజర్వ్ కావడంతో ఈసారి జనరల్ అయ్యే అవకాశం మెండుగా ఉందని రాజకీయ వర్గాలు చెబుతు న్నాయి. ఈ బిట్ వన్ పరిధిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ వర్గాలు ఉన్నా యి. ఈ నేపథ్యంలో కోడూరు గ్రామానికి చెందిన రైతు కుటుంబీకులు, ప్రస్తుత గ్రామపంచాయతీ సభ్యులు దువ్వూరు శ్రీనివాసుల రెడ్డి (ఆగాల శీనయ్య) పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు స్థానికంగా చర్చ సాగుతోంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్న శ్రీనివాసుల రెడ్డి. కాంగ్రెస్, టీడీపీ, వైఎస్ఆర్సిపి పార్టీలలో పనిచేసి తనకం టూ గుర్తింపు తెచ్చుకున్నారు. మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సివి శేషారెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో సన్నిహితంగా ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పార్టీ రహిత ఎన్నికలు కావడంతో కోడూరు బిట్-1 ఎంపీటీసీగా శ్రీనివాసుల రెడ్డి పోటీ దాదాపు ఖాయమన్న అభిప్రాయం కోడూరు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

వైసీపీ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మావులూరును కలిసిన అర్జున్ తులసిరామ్

ఇందుకూరుపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి సహకారంతో రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఇందుకూరుపేట మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి స్వగృహంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం శాలువాతో సత్కరించి వైఎస్సార్ కాంగ్రెష్ పార్టీ ఇందుకూరుపేట మండలం సంయుక్త కార్యదర్శి అర్జున్ తులసిరామ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

జాతీయస్థాయి ర్యాంకర్‌గా శరణ్య

కందుకూరు డిసెంబరు 13 ప్రభాతవార్త కందుకూరు నాగా ర్జున స్కూలు 5వ తరగతి విద్యార్థి ఆర్.శర ణ్యతేజ జాతీయ ఛాంపియన్ షిప్‌లో 2వరెండవ ర్యాంక్ సాధించిం ది.విజయ వాడ తుమ్మలపల్లి కళాక్షేత్ర ములో జరిగిన జాతీయస్థాయి ఛాంపియన్ షిప్ సాధించిన విద్యార్థుల అభినందన సభ నిర్వ హించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ వి. షాలిని రెడ్డి అభినం దనలు తెలిపారు.టీం అవిశ్రాంత కృషి మరియు పట్టుదలను ప్రశంసించారు.ముందు ముందు మీరు సాధించ బోయే విజ యాలు మాకు ఎంతో గర్వకారణమన్నారు.ఈ విజయం మీ భవిష్యత్తు ప్రయత్నాలన్నింటిలో రాణించడానికి స్ఫూర్తికరంగా ఉంటుందన్నారు.ప్రిన్సిపల్ ప్రకాష్ యాజ మాన్యం వి.మురెడ్డి,కరణం శ్రీనివాసరావు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శరణ్యను అభినందించారు.

శిదిలావస్థలో కోట్ల రూపాయాలు విలువ చేసే ఇరిగేషన్ క్వార్టర్స్

గతమెంతో ఘనం నేడంతా దుర్భరం
చీకటి కార్యక్రమాలకు నెలవుగా మారుతున్న వైనం

బుచ్చి డిసెంబర్ 13 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలో ఇరిగేషన్ డిఇ కా ర్యాలయాం వుంది. దీనికి సంబం దించి కోట్ల రూపాయాలు విలువ చేస్తే స్థలంక్వార్టర్స్ ఉన్నాయి. ప్రస్తు తం క్వార్టర్స్ ముళ్ళముదల మద్య దయనీయంగా తయారు అయ్యా యి. గతంలో ఈక్వార్టర్స్‌లో అధికా రులు,లస్కర్ల కుటుంబాలు ఉండే వా రు. ఇరిగేషన్ బంగ్లా స్థలం కళకళలా డు కనిపించిందే. ప్రస్తుతం దీని ఆల న పాలన పట్టించుకునే వారు లేరు. ఇటీవల కొంత స్థలం జలజీవన్ మిషన్ వాటర్ ట్యాంకు కేటా యించారు. ముళ్ళ పొదలమాటున వున్న ఈ స్థలంలో గతంలో అనేక ప్రభుత్వ సమావేశాలు జరిగేయి. అధికారులు,ప్రజాప్రతినిధులతో నిత్యం కళకళలాడుతు కనిస్తుందేడి. ప్రస్తుతం ఎంతో దయనీయంగా మారిపోయింది.కోట్ట రూపాయాలు విలువైన ఈ స్థలం భవిష్యత్తులో కొంచెం కొంచెం అన్యాక్రాంతం అయ్యేఅవకాశం ఉంది. ఇకైనాన పాలకులు,ఇరిగేషన్ శాఖ అధికారులు ఈస్థలాన్ని కాపాడాల్సిన అవసం ఎంతైనాఉంది. ఇరిగేషన్ క్వార్టర్స్‌ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది

రైతు విభాగం జిల్లా అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి

బుచ్చిలో కోట్ల రూపాయాలు విలువైన ఇరిగేషన్ క్వార్టర్స్‌ని,బంగ్లాని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనిరైతు విభాగం జిల్లా అధ్య క్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి చెప్పారు.ఈవిషయాన్ని కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి ,దృష్టికి తీసుకొని వెళతానని అన్నా రు.నీటి సంఘాల అధ్యక్షులు కూడా ఇరిగేషన్ క్వార్టర్స్ పైన దృష్టి పెటా లని అన్నారు.ఈ స్థలం అక్రమణలకు గురి కాకుండా చూడాల్సిన అవ సరం ఉందని తెలిపారు. ముందు జంగిల్ క్లీరెన్స్ చేయించాలని క్వార్ట ర్స్ బాగు చేసి లైట్లు వేయాలని అన్నారు. అలాగే కనిగిరి రిజర్వాయర్ క్వార్టర్స్ పైన కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఘనంగా జిల్లాస్థాయి పారా క్రీడా పోటీల నిర్వహణ

నెల్లూరు,డిసెంబరు13 ప్రభాతవార్త-విద్య సమగ్రశిక్ష ఆధ్వర్యంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సహకారం తో శనివారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో జిల్లాలోని ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్ల లకి ఒక్కరోజు జిల్లాస్థాయి పారా క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో ముఖ్యఅతిథులుగా జిల్లావిద్యాశాఖ అధికారి బాలాజీరావు, సమగ్రశిక్ష జిల్లా పిఒ డి.వెంకటసుబయ్య,డెల్టా హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు పోలకలరవిలు పాల్గొని క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల్లో ఆత్మవిశ్వాసం, క్రీడాస్ఫూర్తి, శారీక దృడత్వాన్ని పెంపొందించేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఉపరిస్తాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమగ్రశిక్ష లక్ష్యమైన సహిత విద్యను మరింత బలోపేతం చేయటం సాధ్యమౌతుందన్నారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెరుగుతుందన్నారు. అనంతరం100 మీటర్లు, 200 మీటర్లు పరుగుపందెం, షాట్‌పుట్, జావెలిన్‌త్రో, డిస్క్‌తో, లాంగ్‌జంప్ , 1500 మీటర్ల పరుగు పందెల్లో పోటీలు నిర్వహించి ఉత్తమంగా నిలిచిన వారికి విజేతలుగా ప్రకటించి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించి అభినందిం చారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విభిన ప్రతిభా వంతులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని వారిలో ఉన్న ప్రతిభను ప్రదర్శించారు. తోలుత క్రీడాకారులకు క్రీదుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఈ కోఆర్డినేటర్ పి. ప్రసాదరావు, ఏఎంఒ సుదీర్‌బాబు, ఏఎస్ఓ ప్రసాదరావు, పారాస్పోర్ట్స్ రాష్ట్రస్థాయి పరిశీలకులు మాల్యాద్రి నాయుడు, యాదగిరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ఏఎంసీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు ప్రమాణస్వీకార మహోత్సవంలో : సోమిరెడ్డి

నెల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవా -వైద్యం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో సోమిరెడ్డితో పాటు పాల్గొన్న మంత్రి సవిత, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, బొజ్జల బృందమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్, శాప్ చైర్మన్ రవి నాయుడు, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ తదితరులు శ్రీకాళహస్తి అంటేనే గోపాలన్నతో పాటు ఊరందూరు గుర్తుకువస్తాయి.బొజ్జల కుటుంబంలో మూడు తరాలతో నాకు అనుబంధం ఉంది.అప్పట్లో గోపాలన్న, నేను, తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు, కేసీఆర్ ఒక బ్యాచ్ గా ఉండే వాళ్లం గోపాలన్న నన్ను సొంత తమ్ముడిలా అభిమానించేవారు. బొజ్జల కుటుంబానికి ఎంతో నమ్మకంగా ఉండ టంతో పాటు టీడీపీ కోసం అంకితభావంతో పనిచేసే రంగినేని చెంచయ్య నాయుడికి ఏఎంసీ చైర్మన్ రూ పంలో సముచిత స్థానం లభించింది.ఎంతో అనుభవం కలిగిన నాయకుడైన రంగయ్య నాయుడి నేతృత్వం లోని ఏఎంసీ పాలకవర్గం రైతుల కోసం బాగా పనిచేయాలని ఆకాంక్షి స్తున్నా వైసీపీ ఐదేళ్ల పాలనలో వ్యవ సాయ శాఖను మూతేశారు.జాతీయ స్థాయిలో దేశవ్యాప్తంగా అమలైన అనేక వ్యవసాయ పథకాలు ఏపీలో కనిపించకుండా చేసేశారు. నేను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు సూక్ష్మ పోషకాలను రైతులకు ఉచి తంగా ఇచ్చాం.వ్యవసాయ యాంత్రీకరణ, బిందు తుంపర్ల సేద్యంలో ఏపీని జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలిపాం రైతు రథాలతో పేరుతో రైతులకు 23500 ట్రాక్టర్లు సబ్సిడీపై అందించాంవ్యవసాయానికి అవసరమైన అన్ని పరికరాలను రైతులు కోరినవి కోరినట్టు ఇచ్చాం.201924 మధ్య ఈ పథకాలు ఏమీ లేవు..రైతులు నోరు విప్పలేని నియంత పాలన ఇటీవల దిత్వా తుఫాన్ కారణంగా మా ప్రాంతంలో కుండపోతవర్షాలుకురిశాయి..ఒక్క రోజులోనే 350 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైం ది వేలాది ఎకరాల్లో నారుమడులు, వరినాట్లు దెబ్బతిన్నాయిరైతులకు జరిగిన నష్టాన్ని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లాకోరిన అరగంటలోనే 80 శాతం సబ్సిడీపై రైతులకు వరి విత్తనాలను అందించే ప్రక్రియ ప్రారంభించారుసీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అన్నదాతకు అండగా ఉంటుందనేందుకు ఇదే నిదర్శనంఏఎంసీ నిధులను రైతులకు ఉపయోగపడేలా పొలాల్లోకి లింక రోడ్డు, దొంక రోడ్ల పనులకు ఉపయోగించమని చెంచయ్య నాయుడిని ప్రత్యేకంగా కోరుతున్నారు

నెల్లూరుకు రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ సేవల విస్తరణ

నెల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త -వైద్యం దేశ వ్యాప్తంగా ఉన్న తమ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో చిన్న పిల్లలకు అత్యంత క్లిష్టమైన వైద్య సేవలతో పాటు నాణ్య మైన వైద్యాన్ని అందిస్తున్నామని రెయిన్‌బో వైద్య సంస్థల చైర్మన్ అం డ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ రమేష్ కంచర్ల తెలిపారు. నెల్లూరులోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనది నెల్లూరు జిల్లా అని తన సోదరుడు ప్రముఖ వైద్యశాల గ్లోబ ల్ వైద్యశాలను స్థాపించి నాణ్యమైన వైద్య సేవలను అందిస్తుండగా, తాను కూడా తన తండ్రి ప్రేరణతో విదేశాలలో వైద్య విద్యను అభ్యసించి రెయిన్ బో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను ఏర్పాటు చేసి చిన్న పిల్లల వైద్య సేవల్లో ప్రముఖంగా పేరు గడించడం జరిగిందన్నారు. చెన్నై నగరంలో మూడు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నెలకొల్పి 24/7 వైద్య సేవలు అందిస్తున్నాని వివరించారు. ఢిల్లీ, హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ , బెంగుళూరు తదితర మహా నగరాల్లో రెయిన్‌బో సూపర్ స్పెషాలిటీ వైద్యశాల లో చిన్ని పిల్లలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ప్రస్తుతం నెల్లూరు నుంచి కూడా తమ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. నెల్లూరులోని పొగ తోటలో ఉన్న వెంకటరమణ హాస్పిటల్ వైద్యులు, డాక్టర్ పద్మ ప్రియను సంప్రదించి చెన్నైలోని తమ యొక్క రెయిన్‌బో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా చిన్న పిల్లల వ్యాధులకు వైద్య సేవలు పొందవచ్చని వెల్లడించారు. నేటి నుంచి తమ అధునాతన పీడియాట్రిక్ సూపర్ స్పెషాలిటీ సంరక్షణ సేవలను నెల్లూరు నగరానికి విస్తరించామని తెలియజేసేందుకు సంతోషిస్తున్నామని చెప్పారు. అత్యున్నత నాణ్యత గల ఇంటెన్సివ్ కేర్, సూపర్ స్పెషాలిటీ సేవలను ఈ ప్రాంత ప్రజలకు అందించాలనే లక్ష్యంతో నెల్లూరు నుంచి వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. నవజాత శివువుల నుంచి తమ వైద్య సేవలు అను భవజ్ఞులైన వైద్యులు, నర్సులు ఎన్ఐసీయు, పీఐసీయు సేవలు కలిగి, క్లిష్టమైన రోగులకు కూడా అత్యంత సురక్షితమైన సేవలు అందిస్తున్నామని వివరించారు. చిన్న పిల్లల కోసం క్లిష్టమైన ప్రసవాల సంరక్షణ సేవల కోసం 300 పడకల, 100 ఇంటెన్సివ్ కేర్ పడకల సామర్థ్యం కలిగిఫీటల్ మెడిసిన్, పెర్టిలిటీ సేవలతో తమ వైద్యశాలలు నడుస్తున్నాయని వెల్లడించారు.

మావులూరును సత్కరించిన నరేంద్రరెడ్డి, షబ్బీర్



ఇందుకూరుపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్ల పురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి సహకారంతో రాష్ట్ర రైతు విభాగం ప్రధా న కార్యదర్శిగా ఎన్నికైన ఇందుకూరుపేట మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి స్వ గృహంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్క రించి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి, బట్టేపాటి నరేంద్రరెడ్డి, నెల్లూరు పార్లమెంటరీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్.

లోక్ అదాలత్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త : పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టుల చుట్టూ తిరుగుతూ కక్షిదారులు తమ విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా రాజీకి వీలుపడే కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించు కోవాలని సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య అన్నారు. కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ మెగా అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో పరిష్కారం అయ్యే కేసులకు పూర్తిస్థాయిలో చట్టభద్రత ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కక్షిదారు లు రాజీకి వీలుపడే కేసులను ఇందులో సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నమ్రత, లోక్ అదాలత్ సభ్యులు రాంబాబు, చంద్రమోహన్, న్యాయవాదులు ఉన్నారు.

మెగా లోక్ అదాలత్ విజయవంతం 5240 కేసులు పరిష్కారం

కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త కోవూరు, లోని కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో మొత్తం 5240 కేసులు పరిష్కారం కావడం జరిగింది. ఇందులో బ్యాం కులకు సంబంధించి 79 కేసులు, రూ. 44 లక్షల నగదు.. అదేవిధంగా సివిల్ , క్రిమినల్ కేసులకు సంబం ధించి 5240 కేసులకు గానూ 7,88,000 రూపాయలు నగదు రూపేనా రావడం జరిగింది. ఈ మెగా లోక్ అదాలత్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధానశాఖ, వ్యవసాయ అభివృద్ధిశాఖ, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంకులకు సంబంధించిన సీనియర్ బ్యాంక్ మేనేజర్లు, ఉద్యోగులు ఉన్నారు.

త్రోబాల్‌లో మండల ఉపాధ్యాయినుల జట్టు విజయ కేతనం

కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త : నెల్లూరులోని వీఆర్‌సీ మైదానంలో శనివారం జరిగిన డివిజన్ స్థాయి లో మహిళా ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కోవూరు మండల ఉపాధ్యా యినుల జట్టు, మనుబోలు ఉపాధ్యాయినుల జట్టు ఆడాల్సి ఉండగా.. మనుబోలు జట్టు రాకపోవడంతో కోవూరు జట్టు గెలిచినట్లు సంబంధిత వ్యాయామ నిర్దేతలు తెలియజేశారు. ఆదివారం సెమీ ఫైనల్‌లో కోవూరు జట్టు ఆడాల్సి ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

మద్యం సేవించి వాహనం నడిపారోఇక అంతే

జరిమానా 10,000 మాత్రమే.కోవూరు సర్కిల్లో ఇది సంగతి.

కోవూరు డిసెంబర్13 ప్రభాతవార్త మద్యం సేవించి వాహనం నడిపి పోలీసులకు పట్టుబడితే ఇప్పటిదాకా ఒక లెక్క ఇకనుంచి ఓ లెక్కఇప్పటివరకు జరిమానా.. కొంత మాత్రమే ఉండేది. ప్రస్తుతం న్యాయస్థానాలు.. మద్యం సేవించి వాహనం నడపడం వలన. ఇటువంటి దుష్పలితాలు వస్తాయో ఎంత మంది ఇబ్బందులు పడతారో ఎన్ని కుటుంబాలు రోడ్డు ప్రమాదాల కారణంగా చిన్నాభిన్నం అవుతాయో పూర్తిగా పరిశీలించి మద్యం సేవించి వాహనం నడిపి పోలీసులకు పట్టుబడితే జరిమానాను శనివారం నుంచి కేవలం 10000 కు మాత్రమే విధించే పరిస్థితి నెలకొంది ఇప్పటికైనా మద్యం సేవించి వాహనాలు నడపడం యువత మానుకోవాలని దీన్ని వలన ఎంతమంది ఇబ్బందులు పడతారో ఒకసారి పునఃపరిశీ లించాలని కోవూరు సిఐ వి సుధాకర్ రెడ్డి తెలిపారు శనివారం కోర్టులో మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి పదివేల రూపాయలు జరిమానా విధించడం కోవూరులో సంచలనం కలిగించింది ఇప్పటికైనా మద్యం సేవించి వాహనం నడపడం మానుకోవాలని వ్యాఖ్యానాలు ప్రజల నుంచి వినవస్తున్నాయి ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ బిడ్డలను మద్యం సేవించి వాహనం నడపకుండా గట్టి చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానాలు కూడా వినరావడం గమనార్హం

ఘనంగా స్వర్గీయ ఆదినారాయణరెడ్డి వర్ధంతి వేడుకలు

కందుకూరు డిసెంబరు 13 ప్రభాతవార్త మండలంలోని మాచవరంలో మాజీ శాసనసభ్యులు మానుగుంట ఆదినారా యణరెడ్డి 37వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వ హించారు.మాజీ మంత్రివర్యులు మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పలువురు బందుమిత్రులు, రాజకీయ నాయకులు మానుగుంట అభిమానులు పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి సంఘీబావం ప్రకటించారు. అనం తరం ప్రదర్శనగా బస్టాండు సెంటర్‌లో గల స్వర్గీయ ఆదినా రాయణరెడ్డి విగ్రహం వద్దకు వెళ్లారు.మహీధర్‌రెడ్డి,ఆయన సోదరుడు ప్రభాకరరెడ్డితోపాటు పలువురు విగ్రహానికి పూల మాలలు వేసినివాళులు అర్పించారు.అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఆయన మాటల్లోనే "మా తండ్రిగారైన ఆదినారాయణరెడ్డి 37వ వర్ధం తి సందర్భంగా ఆయన మీద ప్రేమతో,అభిమానంతో మా కు టుంబానికి మరొకసారి సంతాపం తెలియచేసెందుకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మా కుటుంబం తరపున నా తరపున కృతజ్ఞతలు దన్యవాదాలు. ఒక మనిషి మరణించిన తరువాత త్వరితగతిన మరిచిపోయే ఈ కాలంలో..ఆనాటి విలువలకు ప్రతీకగా నిలిచిన ఆదినారాయణరెడ్డి ఇప్పటికీ ప్రజల హృదయాల్లో ఒక చక్కటి చెరగని ముద్రవేసుకున్నారనే దానికి నిదర్శనమే ఈనాటి ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారంతా చెప్తున్నమాట.అని వ్యాఖ్యానించారు.ఆయన ఆత్మకు శాంతికి చేకూరాల న్నారు.ఈ కార్యక్రమంలో వీవీపాలెం జెడ్పీటీసీ అడ్వయిజర్ ఇంటూరి హరిబాబు,కొండసముద్రం సర్పంచ్ మన్నం రమేష్‌వెంగమ్మ,సీనియర్ నాయకులు అనుమోలు వెంకటేశ్వర్లు, వరికూటి సంజీవరెడ్డి,పరిటాల వీరాస్వామి,అయ్యవారిపల్లె ఎల్లయిసీ మాల్యాద్రితోపాటు సర్పంచ్‌లు ఆవుల మాధవరావు, కుమ్మర బ్రహ్మయ్య,అత్తంటివారిపాలెం నుంచి కంచర్ల బాలాజి,వేణు,నరసయ్య,చుండి పూలిగుంట మాల్యాద్రి, విక్కిరాలపేట వెంకటరావు,కందుకూరు నాయకులు ఎంపీపీ తరపున పొడపాటి శ్రీను, జెడ్పీటీసీ తరపున తొట్టెంపూడి శ్రీను, తోకల కొండయ్య, షేక్ రఫితోపాటు నియోజకవర్గంలోని వైసీపీ నేతలు మానుగుంట అభిమానులు పాల్గొన్నారు.